TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 253 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.09.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## రాష్ట్రంలో 2027 జన గణనకు సర్వం సిద్ధం

అమృత్ తెలంగాణ: తెలంగాణలో జనగణన 2027కు ప్రభుత్వం సిద్ధమైంది. హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సర్వే మే 11 నుంచి జూన్ 9 వరకు అదే విధంగా ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ అవకాశం కల్పిస్తారు. ప్రజలు తమ వివరాలను ముందుగానే ఆన్‌లైన్ లో నమోదు చేసుకునే సౌకర్యం ఉంది. జనగణనలో పూర్తి సహకారం అందించాలని ప్రజలకు ప్రభుత్వ విజ్ఞప్తి చేసింది. సెన్సస్ చట్టం ప్రకారం సమాచారం ఇవ్వడం తప్పనిసరి, తప్పుడు సమాచారం ఇస్తే జరిమానా/శిక్షలు, సెన్సస్ అధికారులకు అడ్డంకులు కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొంది. ఇళ్లలోకి ప్రవేశానికి అనుమతి ఇవ్వాలని,- గుర్తులు/నంబర్లు వేయడానికి సహకారం అవసరం అని వెల్లడించింది. పాలసీ నిర్ణయా లు, అభివృద్ధి కోసం కీలకమైనది సెన్సస్ డేటాగా పేర్కొంది. సెన్సస్ సమాచారం గోప్యం,- కోర్టుల్లో కూడా ఉపయోగించరాదని వెల్లడించింది. అన్ని శాఖలు, కలెక్టర్లు, మున్సిపల్ సంస్థలకు ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.




## జీవన్ రెడ్డికి కెటిఆర్ ఫోన్.. బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానం

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 8 కాంగ్రెస్ కు రాజీనామా చేసిన ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఫోన్ కాల్ మాట్లాడారు. రేపు(ఏప్రిల్ 9) కెటిఆర్ జగిత్యాల పర్యటనలో భాగంగా జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఆయన నివాసానికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీలోకి కెటిఆర్ ఆహ్వానించనున్నట్లు సమాచారం. కాంగ్రెన్ లో తనకు అవమానం జరిగిందని.. ఆ పార్టీలో కనీస గౌరవం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేసిన జీవన్ రెడ్డి.. రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తర్వాత ఆయన బిఆర్ఎస్ లో



చేరనున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో కెటిఆర్, జీవన్ రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడారు.

## ఈనెల15 న రెండో విడత రైతు భరోసా నిధులు!

హైదరాబాద్ .అమృత్ తెలంగాణ: తెలంగాణలోని రైతాంగా నికి రేవంత్ సర్కార్ గుడ్‌న్యూస్ అందించింది, యాసంగి సీజన్ కు సంబం ధించి కొద్ది రోజులుగా ఎదురు చూస్తున్నా రైతు భరోసా రెండో విడత నిధు లు విడుదలకు రేవంత్ రెడ్డి,సర్కార్ ముహూర్తం ఖరారు చేసింది,పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా రెండో విడత తేదీలను ఫిక్స్ చేసింది. తొలి విడత నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం ఏప్రిల్ 15న రెండో విడత నిధు లను విడుదల చేసేందుకు సిద్ధమైంది. మొత్తం మూడు విడతల్లో ఏప్రిల్ నెలాఖరుతో రైతు భరోసా నిధుల జమ పూర్తి చేయనుంది తెలంగాణ సర్కార్,ప్రస్తుత యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద ఇప్పటికే తొలి విడతగా ఎకరాకు 6,000 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం రెండో విడత ఆర్థిక సాయాన్ని అందించేందుకు రెడీ అయింది. ఏప్రిల్ 15 లోపు రెండో విడత డబ్బులను రైతుల అకౌంట్లలో జమ చేయనుం ది. ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులందరికీ ఇది వర్తిస్తుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. మొదటి విడతలో అందిన మొత్తాన్ని మినహాయించి, ఐదు ఎకరాల వరకు ఉన్న మిగిలిన విస్తీర్ణానికి సరి పడా బ్యాలెన్స్ మొత్తాన్ని ఈ విడతలో జమ చేస్తారు. అర్హులైన రైతులకు సకాలం లో చెల్లింపులు జరిగేలా చూసేందుకు, రెండవ విడత పంపిణీ కోసం దాదాపు 2,700 కోట్లను సమకూర్చుకోవాలని ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



## హరీష్ రావు వనపర్తి సభకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 8బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు వనపర్తి సభకు రాష్ట్ర హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సభకు అనుమతి నిరాకరిస్తూ జిల్లా ఎస్పి ఇచ్చిన ఆదేశాలను హైకోర్టు కొట్టివేసింది. గురువారం నియోజకవర్గంలో హరీశ్ రావు సభ నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. వనపర్తి జిల్లాలోని గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత కొంతకాలంగా రైతులు ఆందోళనలు చేస్తున్నారు. నిర్వాసిత రైతులకు సంఘీభావం తెలిపేందుకు, వారి సమస్యలపై పోరాడేందుకు హరీశ్ రావు వనపర్తి పర్యటనకు సిద్ధమయ్యారు. దీని కోసం ముందుగా అనుమతులు తీసుకున్నప్పటికీ, చివరి నిమిషంలో శాంతి భద్రతల సమస్య తలెత్తే అవకాశం ఉందంటూ జిల్లా ఎస్పి అనుమతులను



రద్దు చేశారు. ఈ క్రమంలో అనుమతి నిరాకరణను సవాల్ చేస్తూ హరీష్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం సరికాదని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. వాదనలు విన్న హైకోర్టు పోలీసుల అభ్యంతరాలను తోసిపుచ్చుతూ సభ నిర్వహణకు అనుమతి ఇచ్చింది. అయితే, నిబంధనల ప్రకారం శాంతియుతంగా సభ నిర్వహించుకోవాలని సూచించింది. దీంతో హరీష్ రావు వనపర్తి సభకు మార్గం సుగమమయ్యింది.

## సచివాలయంలో మిషన్ భగీరథ, ఉపాధి హామీ పనులు, ఏజెన్సీ గ్రామాల్లో పెసా చట్టం అమలు పై మంత్రి సీతక్క సమీక్ష

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 8 పాల్గొన్న పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, డైరెక్టర్ దివ్య దేవరాజన్, జుచీజ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు గ్రామాల్లో తాగు నీటి సరఫరాపై తాజా పరిస్థితిని వివరించిన అధికారులు తాగు నీటికి అవసరమైన మేర నీటి నిల్వలు రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నాయని తెలిపిన అధికారులు వృదా చేయకుండా జాగ్రత్తగా నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు సీతక్క ప్రతి రోజు తాగు నీటి సరఫరాపై అధికారులు నివేదికలు సమర్పించాలి సోర్స్ పాయింట్లలో నీటి కొరత తలెత్తితే..ప్రత్యమ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేయాలి ఈ రెండు నెలలు అత్యంత కీలకం..అప్పటి వరకు ఎక్కడా నీటి కోరత రాకుండా చూడాలి ఉపాధి హామీ పనుల్లో సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి మారు మూల ప్రాంతాల్లో, అటవి గ్రామాల్లో అన్ లైన్ లో కూలీల హాజరు కష్టంగా మారింది కేంద్రం ఎఫ్ ఆర్ ఎస్ నిబంధనలను సడలించాలి గత మూడు నెలలుగా కేంద్రం ఉపాధి కూలీలకు కేంద్రం వేతనాలు చెల్లించకపోవడం వల్ల కూలీలు ఇబ్బందులు పడుతున్నారు కేంద్రం ఉపాధి పని దినాలను తగ్గిస్తోంది అయినప్పటికీ ఉపాధి కల్పనలో రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో నిలుస్తోంది యూపీ వంటి పెద్ద రాష్ట్రాల్లో రోజుకు 40 వేల మంది కూలీలకు పనులు కల్పించడం లేదు అలాంటిది తెలంగాణలో ప్రతి రోజు కనీసం మూడు లక్షల మందికి కూలీలకు ఉపాధి పని కల్పిస్తున్నాం ఇంకా ఉపాధి హామీ పనులు పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలి ప్రతి రోజు ఎంపీడీఓలతో సమావేశాలు నిర్వహించి ఎక్కక



పనిదినాలు కల్పించాలి ఏజెన్సీ ప్రాంతాల్లో పెసా చట్టం పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలి పెసా పరిధిలో 1289 గ్రామ పంచాయతీలున్నాయి అధికారులు, ప్రజా ప్రతినిధులకు త్వరలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి పెసా చట్టాలపై అవగాహన పెంచాలి

## "రాజకీయ విమర్శలు చేసేటప్పుడు భాషా సంస్కారం ఉండాలి"

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేరళం ముఖ్యమంత్రి ఘాటు లేఖ

హైదరాబాద్.అమృత్ తెలంగాణ: కేరళం, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య సోషల్ మీడియా వేదికగా సాగుతున్న మాటల యుద్ధం ముదిరింది. కేరళ ప్రభుత్వ పనితీరుపై రేవంత్ రెడ్డి చేసిన విమర్శలకు స్పందిస్తూ, కేరళం సీఎం పినరయి విజయన్ ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. రాజకీయ విభేధాలను పరిష్కరించుకోవడానికి వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని ఆయన రేవంత్‌కు హితవు పలికారు.

అభివృద్ధిలో కేరళ అగ్రస్థానం..

నీతి ఆయోగ్ విడుదల చేసిన SDG ఇండెక్స్ 2023-24లో 79 పాయింట్లతో కేరళ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని, తెలంగాణ 6వ స్థానంలో ఉందని విజయన్ గుర్తు చేశారు. కేరళ సాధించిన ఈ విజయాలు దశాబ్దాలుగా ఎల్.డీ.ఎఫ్ (LDF) ప్రభుత్వాలు చేసిన కృషి వల్లే సాధ్యమయ్యాయని, ఇందులో కాంగ్రెస్ గొప్పదనం ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు.

అవినీతిపై విమర్శలు..

నీతి ఆయోగ్ గణాంకాల ప్రకారం.. భారతదేశంలోనే అత్యంత తక్కువ అవినీతి ఉన్న రాష్ట్రం కేరళ అని విజయన్ పేర్కొన్నారు. ఇదే సమయంలో తెలంగాణ 6వ అత్యంత అవినీతిమయ రాష్ట్రంగా ఉందని ఆయన ఎత్తిచూపారు.

పేదరిక నిర్మూలనలో రికార్డు..

నవంబర్ 1, 2025 నాటికి అత్యంత పేదరికం (Extreme Poverty) లేని ఏకైక రాష్ట్రంగా కేరళ అవతరించిందని విజయన్ గర్వంగా



ప్రకటించారు. 64,006 కుటుంబాలను గుర్తించి, వారికి ప్రత్యేక మైక్రో-ప్లాన్ల ద్వారా ఉపాధి, ఆసరా కల్పించామని వివరించారు.

ఐటీ, పారిశ్రామిక వృద్ధి..

కేరళ తన 2026 ఐటీ పాలసీ ద్వారా భారత ఐటీ ఎగుమతుల్లో 10% వాటాను లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విజింజం అంతర్జాతీయ నౌకాశ్రయం (Vizhinjam Port) ద్వారా కేరళ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో కేరళ ఇప్పుడు అగ్రస్థానంలో ఉందని, పారిశ్రామిక స్తబ్దత ఉందన్న రేవంత్ వ్యాఖ్యలు అవాస్తవమని కొట్టిపారేశారు.

కేంద్రంపై పోరాటం..

బీజేపీతో తాను మెతకగా ఉంటున్నానన్న ఆరోపణలను విజయన్ తిరస్కరించారు. కేంద్రం అనుసరిస్తున్న సమాఖ్య వ్యతిరేక విధానాలపై సుప్రీంకోర్టులో రాజ్యాంగబద్ధంగా పోరాడుతున్నది కేరళ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. మైనారిటీల హక్కుల కోసం, రాజ్యాంగ విలువల కోసం తమ ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని అన్నారు.

కాంగ్రెస్‌పై విమర్శలు..

గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేరళకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి అనేక ప్రాజెక్టుల విషయంలో మొండిచేయి చూపిందని, కొచ్చి మెట్రో వంటి ప్రాజెక్టులను ఆలస్యం చేసిందని విజయన్ ఆరోపించారు. లేఖ చివరలో విజయన్ మలయాళంలో ఒక శక్తివంతమైన వ్యాఖ్య చేశారు. "మేము ముందుకు వెళ్తాము.. కేవలం ముందడుగు మాత్రమే వేస్తాం. 'నవ కేరళ' నిర్మాణంతో అందరికీ ఆదర్శంగా నిలుస్తాం. రాజకీయ విమర్శలు చేసేటప్పుడు భాషా సంస్కారం ఉండాలని, హద్దులు దాటి మాట్లాడటం సరికాదని రేవంత్ రెడ్డికి పినరయి విజయన్ ఈ లేఖ ద్వారా స్పష్టమైన హెచ్చరిక పంపారు.

## హరీశ్ రావుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నాదర్‌గుల్‌లో భూములను 2014లోనే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంస్థలకు అప్పగించిందని, వారి హయాంలోనే ఆ సంస్థల పేరిట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కూడా జరిగిందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. నాడు జరిగిన రిజిస్ట్రేషన్‌తో తమ ప్రభుత్వానికేం సంబంధమని మండిపడ్డారు. నాదర్‌గుల్ భూములను తమ ప్రభుత్వం హయాంలో కట్టబెట్టినట్లు ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు.

హరీశ్ రావు చెబుతోన్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆ సమయంలో బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. తమకు నాలా కన్వర్షన్ ఇవ్వలేదని భూములు పొందినవారు 2022లో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తే, నాటి కేసీఆర్ ప్రభుత్వం కనీసం కౌంటర్ దాఖలు చేయలేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చాక ఆ భూములు ప్రభుత్వానివేనని కౌంటర్ దాఖలు చేశామని వెల్లడించారు.

నాడు వాటాల కోసం భూములు కట్టబెట్టిన వారు ఇప్పుడు తమపై నిందలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరూ లేరని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నాదర్‌గుల్ భూముల వ్యవహారానికి సంబంధించిన కంపెనీల్లో తన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే నిరూపించాలని సవాల్ చేశారు.



కాగా, నాదర్‌గూల్ భూముల వ్యవహారంపై ఇటీవల రాజకీయ దుమారం చెలరేగుతోంది. రూ.7 వేల కోట్ల విలువైన 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు కంపెనీలకు కట్టబెట్టిందని హరీశ్ రావు ఆరోపిస్తున్నారు. అయితే ఈ భూమి యజమాని ఏక్యూ రియాల్టర్ అని చెబుతున్నారు. ఇది ప్రైవేటు భూమి అని హైకోర్టు, సుప్రీంకోర్టు గుర్తించాయని ఏక్యూ రియాల్టర్ అడ్వకేట్ ఇటీవల తెలిపారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా 'ఫుడ్ సేఫ్టీ వాకథాన్': ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాజేశ్వర్







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రతి ఒక్కరూ నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్య వంతులు అవుతారని అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అన్నారు.

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ఆరోగ్య వారోత్సవాలలో భాగంగా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు నిర్వహించిన వాకథాన్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలరని సూచించారు. ప్రస్తుత తరుణంలో తీసుకునే ఆహారంలో రసాయనాల వాడకల ఎక్కువైందని, వాడకల వల్ల అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవడం వలన రోజంతా ఉత్సహంగా ఉంటారని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆహారం, నిద్ర సరైన సమయానికి తీసుకోవాలన్నారు. సరైన ఆహారం తీసుకుందాం – ఆరోగ్యంగా ఉందాం" అనే నినాదంతో ప్రజలు తమ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురికి ఫుడ్ లైసెన్స్ లను అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారి ప్రత్యూష, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్ నాయక్, వైద్యులు దీపక్ పుష్కర్, నరేందర్, ఇతర అధికారులు, అంగన్వాడీలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లి జిలో ఆరోగ్యశిబిరం..బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించి వ్యాధులపై అవగాహన కల్పించిన డాక్టర్ దేవేందర్..



ఆరోగ్య వైద్య శిబిరం లో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ దామోదర్, వైద్య శిబిరంలో పాల్గొన్న సర్పంచ్ అరుణ్ లాల్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్7 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని బూరుగుపల్లి జి తండాలో మంగళవారం రోజు డాక్టర్ దామోదర్, ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది గ్రామస్తులకు బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించి గ్రామస్తులకు వ్యాధులపై అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్ లాల్,,నర్స్ మాధవి, లావణ్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్,అశోక్, ధను గ్రామస్థులు పాల్గొన్నారు. ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఇలా ప్రతి 2 నెలలకు ఒక శిబిరం నిర్వహిస్తామని సర్పంచ్ అరుణ్ లాల్ నాయక్ అన్నారు.

# ప్రారంభోత్సవంలో పాల్గొన్నలి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ ఆటోమొబైల్స్ ప్రారంభోత్సవం లో నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమన్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి తో కలిసి పాల్గొని అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు

## మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 08: ఈరోజు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లో విలేకరుల సమావేశంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ గారు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర SC,ST, మైనారిటీ,వికలాంగుల శాఖ మంత్రివర్యులుఅడ్లూరి లక్ష్మణ్ కుమార్,టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు గార్లకు కృతజ్ఞతలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం,AMC డైరెక్టర్లు మనల లింగారెడ్డి,సంగు గంగాధర్,పుల్లూరి నవీన్,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా నాయకులు,వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిలిపనులు ప్రారంభం..ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ నర్వాడి ప్రవీణ్ పటేల్..



ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లీ గ్రామంలో 2026--2027 ఆర్థిక సంవత్సరా ఉపాధి హామీ పనుల ను బుధవారం రోజు ప్రారంభించడం జరిగింది ఏ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచుతూ, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఈ పథకం కీలకంగా నిలుస్తుంది. అని సర్పంచ్ నర్వాడి ప్రవీణ్ పటేల్ తెలిపారు ఇది గ్రామీణ అభివృద్ధికి బలమైన అడుగు అందరికీ ఉపాధితో పాటు గ్రామాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని పేదలు అర్థికంగా నిలదొక్కుకోవడానికి మేలు జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ సంతోష్, మెట్లు కడగొల్ల రాజలింగు మహేందర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమం , సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన : ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్





జగిత్యాల అర్బన్ అమృత్ తెలంగాణ ఏప్రిల్ 08: మండలం మోతే గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 15 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ గ్రామానికి చెందిన సిర్ర నర్మదా మోహన్ ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపి,కానుకగా చీరను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ లక్ష్మి, ఎంపీఓ వాసవి, ఏఎంసీ ఛైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,సర్పంచ్ మహేష్ ,ఉప సర్పంచ్ చందు,సీనియర్ నాయకులు సురేందర్ రావు,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు,మాజీ సర్పంచ్ లు జంబర్తి శంకర్,

రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాజశేఖర్ రెడ్డి,సర్పంచ్ లుగంగాధర్ దమ్మమల్లారెడ్డి,మోహన్ రెడ్డి ,ఆయిల్నేని నరేందర్ రావు ,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, బాల ముకుందం, మల్లారెడ్డి ,వార్డు సభ్యులు,శ్రీరామ్ భిక్షపతి,మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్,బందసంజయ్,గంగారెడ్డి,గంగ మల్లయ్య,శేఖర్,పిట్ట గంగాధర్,తుమ్మ గంగాధర్, ఏఈ విజయ్,కార్యదర్శి ప్రమోద్, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశలు..పాల్గొన్న ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి..





ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా తానూర్ ఏప్రిల్ 8 అమృత్ తెలంగాణ తానూర్ మండలంలోని దాగం గ్రామంలో పిక్కల్ కార్ సవిత గణేష్, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పేదవారి సొంతింటి కలలను నిజం చేసే ఏకైక ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని అన్నారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరామ్మా ఇండ్లను మంజూరు చేయడం జరిగింది అని అన్నారు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లక్ష్యం పేదవారి సొంత ఇంటి కలను నిజం చేయడమే అని అన్నారు.

ముధోల్ నియోజకవర్గం లో ఇందిరామ్మా ఇండ్లను మంజూరు చేసినందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకి మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ ఆనంద్ రావు పటిల్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న సర్పంచ్ జి. సాయినాథ్, మాజీ సర్పంచ్ ఏ సాయినాథ్,వార్డు మెంబెర్ లు మీనాజీ, కమల, షాధుల్, పండిత్, పిక్కల్ కర్ గోవింద్, ఏఎంసీ డైరెక్టర్ అరుణ్,వెంకట్రావు, జి. లక్ష్మణ్, . లక్ష్మణ్ మాధవరావు, ఆడేళ్లు, కధం సుశీల బాయి, జుబేదా బీ మరియు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# జగిత్యాల మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ACB దాడులు - వెలుగులోకి వచ్చిన బారి అవకతవకలు




జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 09:జగిత్యాల మున్సిపాలిటీ కమిషనర్ కార్యాలయంలో నిన్న ఏ సీ బి అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు ఆర్థిక, పరిపాలనా లోపాలు బయటపడ్డాయి. పన్నుల వసూళ్లలో భారీ లోటు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి,ప్రాపర్టీ ట్యాక్స్:వసూలు చేయాల్సింది rs14.76 కోట్లు వసూలైనది rs7.52 కోట్లు మిగిలిన బకాయిలు rs7.23 కోట్లు షాపింగ్ కాంప్లెక్స్ పన్ను: వసూలు చేయాల్సింది ?2.35 కోట్లు వసూలైనది rs1.43 కోట్లు బకాయి rs91.88 లక్షలు అడ్వర్టైజ్‌మెంట్ ట్యాక్స్ వసూలు చేయాల్సింది rs8.12 లక్షలు వసూలైనది rs0 మొత్తం బకాయి rs8.12 లక్షలు మొత్తం బకాయి: rs8.23 కోట్లు

ACB గుర్తించిన ప్రధాన అవకతవకలు

2022 నుంచి 4 ఆటోలు, 2020 నుంచి ఒక ట్రాక్టర్ కనిపించకుండా పోయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు.వాహన మరమ్మత్తుల చెల్లింపులు నిబంధనలు ఉల్లంఘించి వ్యక్తిగత పేర్లపై చెక్కులు జారీ చేశారు. వాహనాలను స్థానికంగా కాకుండా కరీంనగర్‌లోని ప్రైవేట్ గ్యారేజీలకు తరలించి సర్వీసింగ్ చేశారు. వాహనాల లాగ్‌బుక్స్, ఇంధన వినియోగ రికార్డులు సరిగ్గా నిర్వహించలేదు.

# ఎంపీడీఓ కార్యాలయంపై విజి"లెన్స్"

ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయం బుధవారం విజి"లెన్స్" అధికారుల రాకతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. బుధవారం ఒకసారిగా మెరుపు దాడులు నిర్వహించడంతో కార్యాలయ ఉద్యోగులు హైరానా పడ్డారు. మండల పరిషత్ కార్యాలయంలోని రికార్డులు జల్లెడ పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉండి పన్ను వసూళ్లు ఇంటి అనుమతులకు సంబంధించి రికార్డులను సైతం పరిశీలించనున్నారు. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ శిఖాగోయెల్ ఆదేశాల మేరకు అధికారులు ఇక్కడ మెరుపు దాడులు నిర్వహిస్తున్నారు.ఉదయం కార్యాలయానికి చేరుకున్న బృందం తనిఖీలు చేపట్టింది. కంప్యూటర్లలోని డేటా, కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకుంటున్నారు. పథకాల అమలు, నిధుల వినియోగానికి సంబంధించిన రికార్డులను నిశితంగా పరిశీలిస్తున్నారు. బయోమెట్రిక్ యంత్రాల ద్వారా సిబ్బంది హాజరు పట్టికను విశ్లేషిస్తున్నారు. ఉన్నతాధికారులు అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ ముగిసిన తర్వాతే వివరాలు వెల్లడిస్తాం అని విజిలెన్స్ బృందం స్పష్టం చేసింది.

ప్రణాళికలో అధికారులు.. విజిలెన్స్ దాడులు మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య హెల్త్ వీక్ కార్యక్రమం నేటి నుంచి ప్రారంభమైంది. ఇందులో భాగంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎలిమినేడు గ్రామంలో పర్యటిస్తున్నారు. ఓవైపు కలెక్టర్ కార్యక్రమం మరోవైపు విజిలెన్స్ సోదాలతో పంచాయతీ కార్యదర్శులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

# అమ్మాయిలను వెంటపడి వేధిస్తే ఉపేక్షించేది లేదు

రాజన్న సిరిసిల్ల.అమృత్ తెలంగాణ: ప్రేమ పెళ్లి పేరుతో యువతిని వేధిస్తున్న యువకుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు డి.ఎస్.పి నాగేంద్ర చారి తెలిపారు. డిఎస్పి కథనం ప్రకారం... ఒక యువతిని రుద్రంగి కి చెందిన సింగారపు గణేష్ అనే వ్యక్తి పరిచయం చేసుకుని ఆమెతో మాట్లాడుతు ప్రేమిస్తున్నని తనని పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నాడని ఆ యువతి సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని గణేష్ ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని డీఎస్పీ పేర్కొన్నారు. అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, ప్రేమ--పెళ్లి పేరుతో వెంటపడడం, ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడతామని బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. వేధింపులకు గురైన యువతులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# అత్యవసర వైద్య సేవల విభాగం వైద్యులకు త్వరితగతిన అందుబాటులోకి తేవాలి

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ఏప్రిల్ 8 అమృత్ తెలంగాణ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలోని అత్యవసర వైద్య సేవల విభాగాన్ని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, పట్టణంలోని జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం చివరిదశలో ఉన్న అత్యవసర వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. ఆసుపత్రి భవంతి నిర్మాణానికి సంబంధించి మ్యాపులను సంబంధిత అధికారులు కలెక్టర్ కు వివరించారు.



ప్రభుత్వ ఆసుపత్రులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్

ఆసుపత్రి నిర్మాణం పూర్తయిన వివరాలు, ఇంకా చేపట్టవలసిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వివిధ విభాగాలను పరిశీలించారు. శస్త్ర చికిత్సల గదులు, డయాలసిస్ కేంద్రం, ఐ.సి.యు, గైనిక్ విభాగం, ఎలక్ట్రికల్ యూనిట్, ఫైర్ సేఫ్టీ విభాగాలు పరిశీలించారు. మిగిలి ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవల నిమిత్తం అందుబాటులోకి తేవాలన్నారు. అనంతరం సమీపంలోని యుడిఐడి (సదరం) కేంద్రం, డ్రగ్స్ డి అడిక్షన్ సెంటర్ లు పరిశీలించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర వైద్య సేవల విభాగం, రక్త పరీక్షల గది, తదితర విభాగాలు పరిశీలించారు. అన్ని రకాల రిజిస్టర్లను చూశారు. బ్లడ్ బ్యాంక్ ను తనిఖీ చేసి, రికార్డు పరిశీలించారు. రికార్డుల్లో ఇంతకుముందు బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తం పొందిన వారికి ఫోన్ చేసి, వివరాలు సరిపోల్చారు. రికార్డులు, రసీదులు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ తనిఖీలలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, తహసీల్దార్ రాజు, ఇతర అధికారులు,

తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు పట్టణంలోని గుల్జార్ మార్కెట్ ప్రాంతంలో గల బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని రకాల రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రిలో చికిత్స కొరకు రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, అధికారులు సౌమ్య, స్థానిక కౌన్సిలర్ తౌహిదుద్దిన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

## ప్రతీ ఫిర్యాదు పై తక్షణ స్పందన బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం






అమృత్ తెలంగాణ భైంసా న్యూస్ నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, ఈరోజు భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 13 మంది ఆర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.

ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

కుటుంబ వివాదాల పరిష్కారంలో 'షీ టీం' పాత్ర:

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష:

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి,

ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

# ఢిల్లీలో కేంద్రమంత్రులు జి.కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు గ సంయుక్త మీడియా సమావేశం.లి : కిషన్ రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మరియు రామ్మోహన్ నాయుడు

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆదిలాబాద్ లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉన్నది. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉంది. ఈ విషయంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో కలిసి చర్చించాం. ఈ సమావేశంలో.. ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తోపాటుగా.. సివిల్ ఏవియేషన్ అధికారులు, డిఫెన్స్ అధికారులు వికాస్ రాజ్ , ఆదిలాబాద్ కలెక్టర్ పాల్గొన్నారు. రామ్మోహన్ నాయుడు ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి.. ఇవాళ కీలకమైన సమావేశం జరిగింది. ఎప్పటినుంచో తెలంగాణలో ఒకే విమానాశ్రయం ఉంది. కేవలం హైదరాబాద్ ఒక్కటే ఉంది. మిగిలిన ప్రాంతాల్లోనూ విమానాశ్రయాలుండాలనేది తెలంగాణ ప్రజల ఆకాంక్ష. దీనికి తగ్గట్లుగానే.. ఫీజిబిలిటీకి తగ్గట్లుగా విమానాశ్రయాలు నిర్మించాలనేది ప్రధానమంత్రి ఆలోచన. అందులో భాగంగా.. వరంగల్ లో విమానాశ్రయానికి అడుగులు ముందుకు వేస్తున్నాం. మరో మూడు నెలల్లో దీనికి ఫౌండేషన్ వేయబోతున్నాం. తెలంగాణకు ముఖద్వారమైన.. ఆదిలాబాద్ లోనూ.. పర్యాటకానికి, వివిధ వాణిజ్య కార్యక్రమాలను ప్రోత్సహించేలా.. విమానాశ్రయం రావాలని చిరకాల డిమాండ్. కిషన్ రెడ్డి తో నిరంతరం చర్చిస్తూ.. వివిధ ఫీజిబుల్ ప్రాంతాల్లో విమానాశ్రయాల నిర్మాణంపై దృష్టిసారించాం. ఇందులో భాగంగా.. ఆదిలాబాద్ లో.. 360 ఎకరాలకు సంబంధించిన డిఫెన్స్ స్థలంలో.. విమానాశ్రయం నిర్మించాలనుకున్నాం. గతేడాది.. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో.. డిఫెన్స్ మినిస్టర్ ని కలిశాం. దీనికి డిఫెన్స్ మినిస్ట్రీ అంగీకారం తెలిపింది. ఈ స్థలంలో ప్రజానీకం కోసం విమానాశ్రయానికి అంగీకారం తెలిపింది. ఆదిలాబాద్ లో విమానాశ్రయానికి అదనంగా మరో 450 ఎకరాల స్థలం అవసరం. రాష్ట్ర ప్రభుత్వానికి భూసేకరణ డిమాండ్ ఇచ్చాం. దీనికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించింది. రాజ్ నాథ్ .. సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు. విమానాశ్రయానికి సంబంధించి కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. మొదట దీన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్మించాలని అనుకున్నాం. కానీ డిఫెన్స్ మినిస్ట్రీకి వ్యూహాత్మకమైన ప్రాంతం కావడం, వైమానిక దళం ట్రైనింగ్ కు కీలకమైన ప్రాంతం కావడంతో.. ఈ విమానాశ్రయాన్ని డిఫెన్స్ మినిస్ట్రీ నిర్మించాలని నిర్ణయించింది. దీంట్లో ఒక పక్కన సామాన్య ప్రజలకోసం విమానసేవల టర్మినల్ ను ఎయిర్ పోర్ట్ అథారిటీ నిర్మించనుంది. సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీ, డిఫెన్స్ మినిస్ట్రీ, రాష్ట్ర ప్రభుత్వం కలిసి.. ఏప్రిల్ 17 నాడు క్షేత్రస్థాయిలో OLS (Obstacle Limitation Survey) సర్వే చేసిన తర్వాత.. రన్ వే ఓరియంటేషన్ పై నిర్ణయం తీసుకుంటారు. ఆ ఫీల్డ్ విజిట్ తర్వాత.. డిఫెన్స్ తర్వాత మాస్టర్ ప్లాన్ కు అంగీకారం తెలియజేస్తారు. ఆ తర్వాత ఫౌండేషన్ కు ప్లాన్ చేస్తాం. ఇందుకు అవసరమైన 450 ఎకరాల స్థలాన్ని అప్పజెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. వారికి సమాచారం ఇచ్చాం. వారు దానికి అంగీకారం తెలిపారు. చాలా సానుకూలంగా మీటింగ్ జరిగింది.

వీలైనంత త్వరగా.. ఈ విమానాశ్రయానికి భూమిపూజ చేసుకుంటాం. అన్ని డిపార్ట్ మెంట్స్ కలిసి సమావేశమైనప్పుడే.. ఏమైనా చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కారం అవుతాయి. ఇవాళ్టి సమావేశంలో.. సానుకూలంగా ఫలితం వచ్చింది. భూసేకరణలో ఎలాంటి సమస్యలు లేవని ఎంపీ నగేశ్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ చెప్పారు. ఆదిలాబాద్ చాలా ఐడియల్ లొకేషన్. భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉన్న ప్రాంతం ఇది. ఒక కమర్షియల్ హబ్ గా డెవలప్ అయ్యే అవకాశం ఉంది. జేవర్ విమానాశ్రయం.. యూపీ ప్రభుత్వం పీపీపీ మోడల్ లో చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం డెవలప్ చేయాలంటే.. రాష్ట్రం భూమిని మాకు అప్పగించాలి. ఆదిలాబాద్ విషయంలో.. డిఫెన్స్ కు భూమి ఉంది. కాబట్టి దాన్ని రక్షణ శాఖకు.. అప్పగిస్తే.. వారు నిర్మించి.. అక్కడ సివిల్ ఆపరేషన్స్ కు అవకాశం ఇస్తారు. ఇలాంటి 36 విమానాశ్రయాలు దేశవ్యాప్తంగా ఉన్నాయి. పెద్దపల్లిలో.. ఒక సైట్ ను ప్రతిపాదిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం పంపించింది. మా ఫీజిబిలిటీ రిపోర్టులోనూ అనుకూలంగా వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి లిఖితపూర్వక సమాధానం వచ్చిన తర్వాత ముందుకెళ్తాం. విమానాశ్రయానికి 600 నుంచి 700 ఎకరాలు అవసరం. పెద్ద పెద్ద విమానాశ్రయాలు భవిష్యత్ కోసం కావాలంటే.. కనీసం 1200 ఎకరాలు అవసరం అవుతాయి. కొత్తగూడెంకు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన స్థలం.. ఫీజిబుల్ కాదు. ఈ విషయాన్ని వారికి తెలియజేశాం.

# అటవీ సమస్యలపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**గిరిజన గ్రామాల రోడ్లకు అటవీ అనుమతులు వెంటనే కల్పించాలి**

**పలు ప్రాంతాల్లో కావలసిన 3 పేస్ విద్యుత్ కొరకు అటవీ అధికారులు ఇబ్బందులు పెట్టొద్దు**

**గిరి వికాసం బోర్ వేల్స్ కు అనుమతి ఇవ్వాలి**

**గ్రామాల్లో బలవంతంగా ప్లాంటేషన్లు చేయకూడదు**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి అటవీ సమస్యలపై మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో హైదరాబాద్ లో జరిగిన సమీక్ష సమావేశానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ...

రోడ్లకు అటవీ అనుమతులు

బోథ్ నియోజకవర్గంలో గల అనేక గిరిజన గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు కనీస రోడ్డు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించేందుకు అటవీ అనుమతులు కల్పించాలి.

3 పేస్ కరెంట్ కష్టాలు

బోథ్ నియోజకవర్గంలో గల అనేక గ్రామాలకు ఇప్పటికి కనీస విద్యుత్ సౌకర్యాలు లేకపోవడం బాధాకరం. విద్యుత్ సౌకర్యాలు లేని గ్రామాల్లో 3 పేస్ విద్యుత్ సరఫరా కొరకు తక్షణమే అనుమతులు కల్పించాలి.

బోర్ వేల్స్

గిరి వికాసంలో భాగంగా మంజూరు అవుతున్న బోర్లకు అటవీ అధికారులు అడ్డుకొని గిరిజన రైతులకు అన్యాయం చేయొద్దని కోరారు.

బలవంతపు మొక్కల పెంపకం

అనేక గ్రామాల్లో అటవీ అధికారులు బలవంతపు మొక్కలు నాటడం సరికాదని ఆ కార్యక్రమాలను వెంటనే ఆపేయ్యాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





సమావేశంలో మాట్లాడుతున్న మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 8, 2026: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని,హౌట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దుహౌచేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాదిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



కుభీర్ : అమృత్ తెలంగాణ:మండలంలోని పాంగ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దిగంబర్ పటేల్ తమ్ముడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బుధవారం ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట భైంసా మార్కెట్ కమిటీ చెర్మన్ ఆనంద్ రావు పటేల్ ,వైస్ చెర్మన్ ఎండి షారుక్ హైమద ,జిల్లా వైస్ మాజీ చెర్మన్ రాజన్న,మార్కెట్ డైరెక్టర్ అరుణ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మహిళల, చిన్నారుల భద్రతకు మొదటి ప్రాధాన్యత కేటాయింపు

**అతివలకు ఆపదలో అండగా "ఆదిలాబాద్ షీ టీం"**
**రాష్ట్రంలో అద్భుత ప్రదర్శన తో "ఆదిలాబాద్ షీ టీం" బృందం**
**రాష్ట్రంలో రెండవ స్థానం, క్లస్టర్ - IV స్థానంలో పది జిల్లాల పరిధిలో ప్రథమ స్థానం.**
**ఏప్రిల్ నెల "షీ టీం" రాష్ట్ర నివేదిక విడుదల.**
**అతివలను అల్లరి చేసే ఆకతాయిల పని పట్టేందుకు "షీ టీం" అండ దండ**
**65 ఫిర్యాదులు, 9 ఎఫ్ ఐ ఆర్ లు, 40 ఈ పెట్టి కేసులు నమోదు, రెడ్ హ్యాండెడ్ ఆపరేషన్ 52 .**
**జిల్లావ్యాప్తంగా 49 అవగాహన కార్యక్రమాలు, 39 గ్రామాల సందర్శనతో అభినందనీయ ప్రదర్శన**
**డయల్ 100 లేదా 8712659953 నెంబర్ ద్వారా షీ టీం కు సంప్రదించవచ్చు : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ అతివలకు, మహిళలకు, విద్యార్థినిలకు రక్షణగా "ఆదిలాబాద్ షీ టీం" బృందం 24 గంటలు అందుబాటులో ఉంటూ, మహిళలకు అన్ని రకాల సేవలను అందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, మహిళలకు ఆపద లో, ఆకతాయిల వల్ల ఇబ్బందులు, వేధింపులు, బాల్యవివాహాలకై, బస్టాండ్లలో, రైల్వేస్టేషన్ లలో వికృత చేష్టలపై నిర్భయంగా ఆదిలాబాద్ షీ టీం బృందాన్ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఏప్రిల్ నెల రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన షీ టీం నివేదికలో ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం అత్యంత చురుకుగా పనిచేస్తూ హైదరాబాద్ లాంటి నగరాలతో పోటీపడుతోంది. అతివరకు, మహిళలకు, చిన్నారులకు ఎలాంటి సమస్యలు రానీయకుండా తన వంతు పాత్ర పోషిస్తూ అధికారుల ప్రశంసలను, మన్ననలను అందుకుంటుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ "షి టీం" సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోనే అన్ని జిల్లాలు మరియు కమిషనరేట్ల పరిధిలో నిర్వహించే షీ టీం సభ్యుల నివేదికలో ఏప్రిల్ నెలలో ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం రాష్ట్రంలో 2వ స్థానాన్ని, క్లస్టర్ ఫోర్ పరిధిలో గల పది జిల్లాల నివేదికలో మొదటి స్థానాన్ని సంపాదించి అద్భుతమైన ప్రదర్శనను సాధించింది. గత నెలలో ఆదిలాబాద్ షీ టీం బృందం 9 ఎఫ్ఐఆర్ కేసులను, 40 ఈ పెట్టి కేసులను నమోదు చేసి ఆకతాయిలా ఆగడాలకు అడ్డుకట్ట వేయడం జరిగింది. ముఖ్యంగా 39 గ్రామాలను సందర్శించి మహిళలకు విద్యార్థినులకు మహిళల పట్ల జరుగు నేరాలు, అఘాయిత్యాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఫోక్సు చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పాఠశాలలు కళాశాలలను సందర్శించి ప్రత్యేకంగా విద్యార్థులకు బాలికల పట్ల జరుగు నేరాలు, బాల్యవివాహాలు వాటిపై 49 అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా షీ టీం అవగాహనతో పదుల సంఖ్యలో బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. రెడ్ హ్యాండెడ్ గా 52 ఆకతాయిలను పట్టుకొని కౌన్సిలింగ్ కార్యక్రమాల ద్వారా వారిని సన్మార్గంలో ప్రయాణించాలని, వారి కి మంచి, చెడులపై చట్టంపై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా డయల్ 100 లేదా ఆదిలాబాద్ షీ టీం బృందం 8712659953 నెంబర్ కి సంప్రదించి సహాయాన్ని పొందవచ్చని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ షీ టీం బృంద సభ్యులు ఎఎస్ఐ సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణిశ్రీ, కానిస్టేబుళ్ళు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిభా పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి



సూర్యాపేట.: అమృత్ తెలంగాణ: మహాత్మా జ్యోతిభా పూలే 200 వ జయంతిని తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 11 న అధికారికంగా నిర్వహించబడుతుంది అని బీసీ సంక్షేమ శాఖ అధికారి టి.నరసింహులు అన్నారు. బుధవారం జిల్లా కల్లెక్టరేట్, ఐ డి ఓ సి మినీ మీటింగ్ హాల్, మొదటి అంతస్తు, సూర్యపేట యందు జిల్లాలోని ముఖ్యమైన వివిద బి.సి.సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జయంతి మహోత్సవ కార్యక్రమం జయప్రదం చేసేందుకు ప్రతి కుల సంఘ నాయకులు, బిసి సంఘ నాయకులు, ప్రజలలో అవగాహన కల్పించి సమావేశనికి హాజరయ్యేటట్టు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమ వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిల్లే,బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, తలమల్ల హాస్సేన్, బార్ అసోసియేషన్ సెక్రెటరీ, బయ్యా మల్లిఖార్జున యాదవ్, తన్నీరు రాంప్రభు బిసి సంఘం రాష్ట్ర ఉపద్యక్షులు, నిద్ర సంపత్ నాయుడు బిసి సంఘం జిల్లా అధ్యక్షలు, ఖండాల భాస్కర్ బిసి సంఘం జిల్లా అధ్యక్షులు, బైరు వెంకన్న గౌడ్ బిసి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, బైరు విజయ్ కృష్ణ బిసి సంఘ ప్రధాన కార్యదర్శి, దున్న శ్యామ్, టియన్ జి ఓ సెక్రెటరీ,యం డి. అయూబ్ ఖాన్ యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు ,పసుల అశోక్ యాదవ్ బిసి జిల్లా ఉపాధ్యక్షులు, గిల కత్తుల నాగమణి గౌడ్ , బిసి జిల్లా అధ్యక్షురాలు, వంగరి బ్రహ్మం , జిల్లా కార్యదర్శి , శివ రాత్రి రవి , వడ్డెర సంఘం అధ్యక్షులు మొదలగు వారు సమావేశములో పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకై సత్వర చర్యలు: కలెక్టర్

భువనగిరి.అమృత్ తెలంగాణ:యాదాద్రి భువనగిరి జిల్లాలో వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకై సమ్మర్ యాక్షన్ ప్లాన్ 2026 లో భాగంగా సత్వర చర్యలు తీసుకోనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. నీటి ఎద్దడి నివారణకు వ్యవసాయ రైతుల నుండి అద్దె బోర్ల ద్వారా టెంపరరీ పైప్ లైన్స్, ఫ్లషింగ్ అండ్ డిపెనింగ్ ఆఫ్ బోర్వెల్స్ తదితర పనులను చేయుటకు గాను రూ. 88.15 లక్షల అంచనాలతో యాక్షన్ ప్లాన్ ను ఆమోదించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి యాదాద్రి జిల్లా పరిధిలో ఎక్కడ కూడా ఈ వేసవికాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకొనుటకు గాను ఇట్టి పరిపాలన ఉత్తర్వులు జారీ చేసినారు. ఇట్టి పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయుటకు గాను సంబంధిత మిషన్ భగీరథ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ పి కరుణాకరన్ కి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.



# భూభారతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్


భువనగిరి.అమృత్ తెలంగాణ:జిల్లాలో భూభారతి, ప్రభుత్వ భూములు, సాధా బైనామాలు, ఎస్ ఐ ఆర్ , మీ సేవ సేవలు, ధాన్యం కొనుగోలు, ఆన్లైన్ ద్వారా ఇసుక సరఫరా అంశాలపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో జరిగిన సమావేశం లో కలెక్టర్ మాట్లడుతూ భూభారతి ద్వారా భూముల రికార్డులను క్షే త్రస్థాయిలో పరిశీలించాలన్నారు. రైతులకు పారదర్శక సేవలు అందించాలని తెలిపారు. భూ సమస్యలు, వివాదాలు తక్షణమే పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని అన్నారు . సాధా బైనామాల సమస్యలను చట్టపరంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం చేయాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ కార్యక్రమం కింద ఓటరు జాబితాలను ఖచ్చితంగా సవరించాలని, బూత్ స్థాయి అధికారుల పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వేగవంతం చేయాలని, దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు . ప్రజలు ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు.

# హమ్మయ్య ఆ హీరోయిన్ హిట్టు కొట్టిందోచ్..!



రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. అందాల భామ కెతిక శర్మ ఆకాష్ పూరీ చేసిన రొమాంటిక్ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. అంతకుముందు డబ్ స్మాష్ వీడియోలతో సోషల్ మీడియాలో క్రేజీ ఫాలోయింగ్ ఏర్పరచుకున్న అమ్మడు తెలుగు ఆఫర్ అందుకోగానే సూపర్ అనిపించుకుంది. ఐతే రొమాంటిక్ సినిమాలో కెతిక గ్లామర్ షో మెప్పించినా సినిమా వర్క్ అవుట్ కాలేదు. ఇక ఆ తర్వాత అశ్వద్ధామ చేసినా అది తుస్సుమన్నది. హీరోయిన్ గా చేసిన సినిమాలు ఫ్లాప్ అయితే ఆ కథానాయికలకు అవకాశాలు రావడం కష్టం. కెతిక విషయంలో కూడా అదే జరిగింది. ఈ క్రమంలోనే పవన్ కళ్యాణ్, సాయి ధరం తేజ్ చేసిన బ్రో సినిమాలో కూడా నటించింది కెతిక. అది కూడా అంతగా కెరీర్ కి హెల్ప్ అవ్వలేదు. ఐతే కెరీర్ డైలమాలో పడిన ఈ అమ్మడు శ్రీవిష్ణు సినిమా ఛాన్స్ అందుకుంది. సింగిల్ అంటూ వచ్చిన సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ రొమాంటిక్ సినిమాతో కెరీర్ మొదలు పెట్టిన కెతిక శర్మ తెరంగేట్రం చేసిన 4 ఏళ్ల తర్వాత హిట్ అందుకుంది. సింగిల్ సినిమాలో కెతిక లుక్స్ కూడా చాలా బాగున్నాయి. అమ్మడు కాస్త స్లిమ్ గా మారినట్టుగా ఉంది. అవకాశాల కోసం తమని తాము మార్చుకునే హీరోయిన్స్ కి కచ్చితంగా టాలీవుడ్ లో మంచి ఎంకరేజ్ మెంట్ ఉంటుంది. రొమాంటిక్ సినిమాతోనే తెలుగు ఆడియన్స్ లో హాలిలిట్ ఇమేజ్ తెచ్చుకున్న కెతిక ఫైనల్ గా సింగిల్ తో సక్సెస్ రుచి చూసింది ఈ సింగిల్ ఇచ్చిన హిట్ జోష్ తో కెతిక ఇక మీదట ఇదే సక్సెస్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. సినిమా కథల విషయంలో హీరోయిన్స్ అందరు చేసే తప్పులనే చేస్తూ వచ్చింది కెతిక శర్మ. కేవలం రెండు డైలాగ్స్, 3 పాటల్లో కనిపించే సినిమాలు చేసినా లెక్క పెట్టుకోవడానికి తప్ప కెరీర్ కు ఎలాంటి ఉపయోగం ఉండదు. ఐతే ఇప్పుడిప్పుడే రియాలిటీని అర్థం చేసుకుంటున్న కెతిక ఇక మీదట కథల విషయంలో జాగ్రత్త పడే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. సింగిల్ హిట్ జోష్ లో ఉన్న కెతిక ఇదే ఊపులో మరో సినిమా అవకాశం అందుకుని అది కూడా సక్సెస్ కొడితే మాత్రం ఇక అమ్మడికి టాలీవుడ్ కెరీర్ కి ఇబ్బంది ఉండదని ఫిక్స్ అవ్వొచ్చు.

# నాగార్జున సెంచరీ గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ లోనా!




కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. కింగ్ నాగార్జున 100 చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ల్యాండ్ మార్క్ చిత్రం కావడంతో? పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. స్టోరీ విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడంలేదు. ఇప్పటికే చాలా మంది దర్శకులు స్టోరీలు వినిపించారు. కానీ ఆవేవి కింగ్ ని మెప్పించలేకపోయాయి. నచ్చిన స్టోరీల విషయంలో సరైన డెవలెప్ మెంట్స్ కుదరడంతో ముందడుగు పడలేదు. ఈ నేపథ్యంలో తమిళ్ డైరెక్టర్ రా కార్తీక్ పేరు తెరపైకి వచ్చింది. ఇతడేమి స్టార్ డైరెక్టర్ కాదు. సక్సెస్ రికార్డులేవు. రెండు చోట్లా కూడా ఈ సినిమా పెద్దగా ఆడలేదు. అయితే నాగ్ ఇప్పుడీ డైరెక్టర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవలే స్టోరీ వినిపించినట్లు ఇప్పటికే ప్రచారంలో ఉంది. వణుకు పుట్టించే హారర్ కామెడీతో కమెడియన్ తాజాగా ఇదొక మాఫియా బ్యాక్ డ్రాప్ లో డిఫరెంట్ జోనర్ కథ అని తెలిసింది. స్టోరీలో ఆ పాయింట్ కే నాగార్జున ఆసక్తిగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ప్రధమార్ధం పూర్తి స్టోరీని నేరేట్ చేసాడట. అది నాగ్ కి బాగా నచ్చింది. ప్రస్తుతం ద్వితియార్ధం కథ రెడీ అవుతుందని సమాచారం. ఇటీవలే స్టోరీకి సంబంధించి పనులు ఎంతవరకూ వచ్చాయని నాగార్జున స్వంయగా ఫోన్ చేసి వివరాలు ఆరా తీసారట. అందుకు కార్తీక్ మరో రెండు..మూడు నెలలు సమయం పట్టొచ్చాని చెప్పారట. దీంతో నాగ్ కూడా కావాల్సినంత సమయం తీసుకుని ద్వితి యార్ధం బాగా ఉండేలా చూడమన్నారట. సెకెండ్ హాఫ్ నచ్చితే నాగ్ సెంచరీ కన్ఫమ్ అయినట్లే. ప్రస్తుతం నాగార్జున 'కూలీ','కుభేర' చిత్రాల్లో కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రెండు సినిమా కథలు కూడా గ్యాంగ్ స్టర్ స్టోరీలే. దీంతో నాగ్ ఆ స్టోరీలకు బాగా కనెక్ట్ అయినట్లు కనిపిస్తుంది.

# నోరాతో పోటీపడలేక చేతులెత్తేసారు



ఇటీవల విడుదలైన నెట్ఫ్లిక్స్ సిరీస్ లో ఎవరు ముచ్చటించినా నోరా లుక్స్ గురించి , అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. బాహుబలి మనోహరిగా నోరా ఫతేహికి ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. యూత్ లో నోరాను ఆరాధించి, ప్రేమించే వీరాభిమానులు న్నారు. అందుకే బాలీవుడ్ లో ఎంత పోటీ ఉన్నా, కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా ఏల్తోంది. తనదైన అందం ఆకర్షణ, అద్భుతమైన డ్యాన్సింగ్ నైపుణ్యంతో నోరా ఫతేహి ఈ డికేడ్ లో గుబులు పుట్టిస్తోంది. ఇటీవల విడుదలైన నెట్ఫ్లిక్స్ అందం గురించి మాత్రమే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా నోరా బంగారు రంగు బికినీలో గుబులు రేపిన తీరు గురించి చర్చిస్తున్నారు. ఇందులో భూమి పెడ్నేకర్ లాంటి భామ రసవత్తరమైన సన్నివేశాల్లో కనిపించినా కానీ, నోరాషో స్టాపర్ గా నిలిచింది. ఇక ఇందులో ఇషాన్ ఖట్టర్ , భూమి పెడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటించగా, నోరా పరిమిత సమయం మాత్రమే కనిపిస్తుంది. జీనత్ అమన్, సాక్షి తన్వర్, విహాన్ సమత్, మిలింద్ సోమన్, చంకీ పాండే వంటి ప్రతిభావంతులైన తారలు ఈ సిరీస్ లో నటించారు. కానీ ఇది చెత్త కథ, కథనాలతో విసిగించిందని రివ్యూవర్లు పేర్కొన్నారు. ఈ సిరీస్ కి ప్రధాన ఆకర్షణ ఏది? అంటే నోరా ఫతేహి అందచందాలు, బికినీ యాక్ట్ అని చెబుతున్నారు. నోరా ఫోటోలు వీడియోలు కూడా అంతర్జాలంలో వైరల్ అవుతున్నయి. నోరా ది రాయల్స్ లో ప్రిన్సెస్ ఆయేషా అనే పాత్రలో నటించింది. ఇషాన్ ఖత్తర్ మాజీ ప్రేయసిగా స్టీమీ సన్నివేశాల్లో జీవించింది.



**మేఘా హాట్ ఇన్ శారీ**

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com